# బిహాన్

అమ్మ వద్దంటున్నా బయలు దేరాను బాబునితీసికొని.

రైలు నడుస్తోంది. అనేక జీవితా బరువు మోసికొని స్టేషన్లు వస్తున్నాయి. కలసికొంటున్నారు ఆప్తులు. ఆనందం నవ్వకముంచే కదిలిపోతోంది, తన గమ్యం వేపు. రైలు అనేక రకాల బాంధవ్యాలని తెంచేస్తోంది నిర్వికల్ప వేమంతిలా.

అమావాస్య రాత్రి. అయినా ఆకాశం జాలి తలచి వెలిగించింది నక్షత్ర దీపాలని. మిణుగురులు మిలమిల మెరుస్తూ కాంతి నిస్తున్నాయి. చెట్లపై పిట్టలకి, నీటి దీపాల కాంతిలో నడుపుకు పోతున్నాడు డ్రైవరు తన బండిని. ముందుకు దిగిపోయే ప్రయాణీకులు చెపుతున్నారు ధైర్యం, ఇంకా పయనించాల్సిన వారికి 'మరేం భయంలేదు. చేరిపోతారు లెండి గమ్యాన్ని' అంటూ.

నే చేరాల్సిన గమ్యం దూరం. భయం నన్ను తన వశం చేసుకొంటోంది. క్రమంగా నా చేతిలో బాబు. నా ప్రక్కనే పెట్టె. బైట చక్కని చీకటి ఎవరిగోడ వలో వాళ్ళున్నారు. నా కళ్ళముందు తాగుబోతు రిక్షా వాళ్ళు, పచ్చి నెత్తురు తాగే హంతకులు, సహకరిస్తామని మోసగించే నీచులు, నిశాచరులకు ప్రియమైన చీకటి. అన్నీ ఒక్కసారి విరాట్ రూపంలో కనబడ్డాయి. అమ్మమాట వినివుండిపోతే బావుండేదనిపించింది. ఏమయినా నా ప్రయాణంలో ఓ చీకటి తప్పదు. ఈ చీకటిని ఎప్పుడయినా ఎదుర్కొనవలసిందే ఆయితే ఓ తప్పు చేశాను. ఒక్క కార్డు వారికి వ్రాస్తే బావుండేది. అలా చేయకపోవడం వలనే యీ ఆందోళనకి పురయి పోయాను.

నెమ్మదిగా నే నెక్కిన పెట్టె పలచబడింది. ఆ[వు]న్న ఆడతోడుకూడా దిగిపోతోంది స్టేషన్లో. ఇంకా గడ



×

చందమామ వారి

"దొరికితే దొంగలు"లో

సైంటిస్టుగా

శ్రీ కాంతారావు.

×

వాలి చాలా స్టేషన్లు. దిగిపోతున్నామెను దీనంగా చూసాను. ఏం చేస్తుందామె మాత్రం? నా చూపుకు దూరమైపోయింది. కిటికీలోనుంచి తలలోపలికి తీసుకొన్నాను. బాబు నిద్రపోతున్నాడు. పై బెర్తు మీద పడుకున్న ఆసామి గురక పెడుతున్నాడు. ఆ మూల కూచొన్న పెద్దమనిషి కునుకుతున్నాడు. నా ఎదురుగా కూచొన్న ఆ మిలటరీ అతను మాత్రం చూస్తున్నాడు. నా ఆందోళన.

మిలటరీ వాళ్ళంటే అసహ్యంతో కూడిన భయం నాకు. ఈ భయం బ్రిటిష్ పరిపాలనా కాలంలో యేర్పడ్డది. కేవలం వీళ్ళు మానవ హింసకే పుట్టారనే భయం నా నరనరాల్లో పేరుకుపోయింది. అతన్ని అనుమానంతో చూశాను. అతనిలో చిరునవ్వు చూసి చికాకు పడ్డాను. ముఖం పక్కకి తిప్పేసుకొని జరగాల్సిన దాని గురించి ఆలోచిస్తున్నాను. ఓ స్టేషన్ వచ్చింది. ప్రయాణీకులతో నిండిపోయింది నా కంపార్ట్మెంట్. వర్తమానంలో మళ్ళీ ధైర్యం కలిగింది.

బండిమళ్ళీ కదిలింది. లేటు కలుపుకొంటున్నాడు కాబోలు డ్రైవరు బండి నడక హెచ్చింది. నా గుండె

రచన:
శ్రీమతి
చిట్టూరి అన్నపూర్ణాదేవి.

దడ పెరిగింది. దగ్గరపడ్డాను. కాని ఎంతో దూరంలో కనబడుతోంది ఆ విజయవాడ.

ఊహ, కల్పన ఒక్కొక్కసారి యెంతో ఆనందాన్ని సుఖానుభూతిని యిస్తాయి. సుందర కల్పనే స్వర్గం. దుష్ట సంకల్పనే నరకం. నా కందరూ ఉన్నారు. తల్లీ, తండ్రీ, చెల్లెళ్లూ, తమ్ముళ్లూ-వారూ, బాబూ అందరూ. కాని ఆరోజు ఆత్మణావ నేసంతో వంటరినైనట్టు, నే నింక ఇల్లు చేరుతానా అనే ప్రశ్న పోయి ఛీఛీ భరించలేని దుష్ట తలంపులు.

అంతలో వచ్చేసిందా పెద్ద స్టేషన్. ఎక్కేవాళ్ళు దిగేవాళ్ళు అడ్డం వస్తూ హడావిడి చేస్తున్నారు. దిగే వాళ్ళు యెక్కేవాళ్ళ ఆక్రమణను అతికష్టం మీద



\+

చందమామ వారి

"దొరికితే దొంగలు"లో

సి. ఐ. డి. గా

శ్రీ ఎన్. టి. రామారావు.

×

యెదుర్కొంటూ యెలాగో దిగిపోతున్నారు. ఎక్కేవ వాళ్ళు పక్కలు పరచుకొంటున్నారు దిగేవాళ్ళు సామాన్లు సర్దుకొంటున్నారు. నేను దాదాపు మతి లేని స్థితిలో పెట్టె తెరచాను. టిక్కెటు తీసి పట్టుకొన్నాను. పెట్టె బెడ్డింగు ఓ పక్కకి పెట్టి పోర్టర్ కోసం చూస్తున్నాను. అప్పటి కప్పుడే పోర్టర్స్ మాయమైపోయారు. ఆయోమయంగా చూస్తున్న నన్ను 'అలా చూస్తున్నా వేంటమ్మాయ్! ఇందుకనగా అతను పిల్లవాడిని పట్టుకు దిగిపోతే ఆడవాళ్ళకి మరీ తాత్సారం!' అన్నాడో వయోవృద్ధుడు. నే నతన్ని చూసాను అర్థం కాక. 'నిన్నే తల్లీ దిగు' అన్నాడు తన చిన్ని పక్క చుట్టను నాపక్కనే పెడుతూ. బాబును ఎత్తుకొందు మని చూస్తే అక్కడలేడు. 'అమ్మా' అన్న పిలుపుకు బయటికి చూశాను. వాడా మిలటరీ అతని చేతిలో కళ్లు నులుపుకొంటూ కనబడ్డాడు. నాకేం తోచలేదు. మాట రాలేదు. ఓసారిపెట్టెవేపు చూశాను. అది నా మాట వినేలా లేదు. మహా బరువుగా వుంది. గబగబా దిగాను. బాబు కొరకు చేయిచాచాను. వాడా మిలటరీ అతన్ని పట్టుకు వదలక రానన్నట్టు తల వెనక్కు తిప్పేసుకొన్నాడు. అతను నవ్వుకొంటూ బలవంతాన బాబుని నా చేతికిచ్చి మళ్ళీ కంపార్ట్మెంట్లోకి వెళ్ళాడు పెట్టె బెట్టింగు చెరోచేత పుచ్చుకొని దిగాడు.

అంతలో పోర్టర్ ఒకడు ప్రత్యక్షమయాడు. అతనే పిలచినట్టున్నాడు. నా పెట్టె ఎత్తుకొన్నాడు. బెడ్డింగ్ పైన పెట్టుకొన్నాడు. ఆ మిలటరీ అతను కూడ అక్కడే దిగుతున్నాడు. అతడి బెడ్డింగ్ యింకా చేతిన పుచ్చుకొన్నాడు. నడుస్తున్నాడా పోర్టర్. పదుమన్నట్టు చూశాడా మిలటరీ అతను. ఇంకనాలో మిగిలిన ధైర్యం కూడా పోయింది. ప్లాట్ఫారం మీద పోతున్న పోలీసు పై నా దృష్టి పడింది. పిలుద్దామని నోరు తెరచాను. మిలటరీ అతను నా వేపు చూశాడు. ఆ కళ్ళల్లో యేందుకో మంచి కనబడింది. పిలువలేకపోయాను పోలీసుని. ప్లాట్ఫారం పైనా, వెయిటింగ్ రూం లోను తెల్లారేవరకూ గడిపేసి వెళితే అన్న ఆలోచన కలిగింది. కాని ఆ ఇద్దరూ వెళిపోతున్నారు ముందు. కేకేసి ఆపాలని మళ్ళీ ధైర్యం. ఇంక తెల్లవారటానికి ఎంతో సమయంలేదు. ఇంకా భయ మేమిటి అనే ధైర్యం. మళ్లీ పోలీసుని పిలిస్తే - అనే ఆలోచన. ఆడదాన్ని, రాత్రిపూట, పోలీసుని పిలవడం - అదో అల్లరి వెనక్కి చూడకండా నడుస్తున్నారు వాళ్ళు. నేను పిల్లవానిని ఎత్తుకొని 'ఏమయితే అదే అవుతుందని' వాళ్లని అనుసరించాను. నేను దిగాల్సిన వైపుకే నడుస్తున్నారు వాళ్ళు. నేను మాటాడక వాళ్ళవెనుకే వెళ్తున్నాను. ఓవర్ బ్రిడ్జి దిగిపోయాం. కూలివాడికి డబ్బిచ్చి పంపేశాడు.

రిక్షా వాళ్లు మా చుట్టూ మూగారు.

'ఇంత మందెందుకు? ఒకటి చాలు' అన్నాడు.

ఆ గొంతులో అధికార ధోరణివుంది.

రిక్షా వాళ్ళు మిలటరీ (డ్రెస్సుకు గౌరవం యిచ్చి) వెళ్ళిపోయారు. కాని నాకు చాలా ఆందోళనగా వుంది. అతడు వచ్చీరాని తెలుగులో కొంత హిందీని కలిపి 'బహిన్! ఏమయినా తీసుకొంటావా?' అడిగాడు ఆప్యాయంగా.

'అక్కర్లేదు' అన్నాను. ముచ్చెమటలు పోశాయి, 'చివరికి ఇట్లాంటి పరిస్థితిలో చిక్కిపోయాను నేమిటి భగవాన్!' అనుకొన్నాను మనసులో.

'బాబునిలా యివ్వండి కొంచెం పాలు తాగించి తీసుకొస్తా' అన్నాడు.

'అవసరం లేదు వద్దు' అన్నాను.

నా మాటను పట్టించుకోలేదు, 'బాబూ' అన్నాడు బాబు దూకాడు అతనిమీదికి వాడి నెత్తుకొని ఎదురుగా వున్న హోటల్లోకి వెళ్ళాడు అతను.

ఇంతలో 'నేను రిక్షా చేసుకు వెళిపోతే' అనుకున్నాను 'అమ్మో, బాబుని విడిచిపెట్టే!'

పదిహేను నిమిషాలు గడిచేప్పటికి నాలో భయం పదింతలు పెరిగింది. ఏడుపొస్తోంది. నా రెండు కళ్ళూ ఆకే వున్నాయి. మరో పదినిముషాల్లో బాబు నెత్తుకొని ఆ మిలటరీ అతను బైటికొచ్చాడు. బాబు చేతిలో పెద్ద బిస్కెట్ పేకెట్ వుంది. బాబు సంతోషంగా చూస్తున్నాడు.

అతను నన్నడిగాడు 'చెప్పమ్మా, ఏవీధికి' చెప్పాను.

'బాగా తెలుసు కదూ?' అన్నాడు మళ్ళీ.

'ఆఁ' అన్నాను.

'ఈ రిక్షావాళ్ళు ఒట్టి వెధవలు. అందుకు నీకు బాగా

తెలిస్తేనే ఒంటరిగా పంపుతాను. లేకపోతే నేనంత వరకూ వస్తాను.' తెలుగులో స్పష్టంగా మాట్లాడ లేనప్పుడు హిందీ మాటలు వాడుతున్నాడు. నా పరిస్థితి మరింత విచిత్రంగా తయారయింది. ఆ క్షణాన నాలో భయం. సందేహం తప్ప మరో ఆలోచనే లేదు. ధైర్యం చేసి 'నాకు బాగా తెలుసు. మా సొంత వూరే యిది' అన్నాను.

'సరే' అని ఓ రిక్షా వాడిని కేకేశాడు.

ఓ రిక్షావాడు వచ్చాడు. ఆ రిక్షా వాడిని చూశాను. వయసు మీరినవాడల్లే వున్నాడు. కొంచెం ధైర్యం కలిగింది. నా పెట్టె బెడ్డింగ్ రిక్షాలో పెట్టాడు.

నా వంక చూసి 'ఎక్కండమ్మా రిక్షా' అన్నాడు. ఆ మిలటరీ అతను.

బాబు అతని చేతిలోనే వున్నాడు. నేను కిక్కురుమనకుండా. ఎక్కాను రిక్షా. బాబుకొరకు చూస్తున్నాను. ఆ రిక్షా వాడిని హెచ్చరించాడు బాబుని నా కందించాడు.

'తెలిసిందా' అన్నాడు రిక్షావాడితో

'అలాగే బాబూ'

'ఎంత టైం పడుతుందక్కడికి వెళ్ళడానికి ?'

'పదే నిమిషాల్లో దింపేస్తాను బాబూ' అన్నాడు రిక్షావాడు.

'సరే. నువ్వు తిరిగి వచ్చే వరకు యిక్కడే వుంటాను. నువ్వు వచ్చి నా దగ్గర డబ్బులు తీసుకో' అన్నాడు.

'అలాగే బాబూ'

'ఒళ్ళు దగ్గర పెట్టుకొని మరీ నడుచుకో'

'ఎంత మాట బాబూ' అంటున్నాడు రిక్షావాడు. ఆ రిక్షావాడి మాటల్లో - భయం నాకు.

ఒక పాము విడిచిపెట్టే యింకో పాము వెంటాడినట్లు ఒక సుడిగుండం దాటి యింకో సుడిగుండంలో పడినట్లు.

'చూడు బహెన్, నీకేం భయం లేదు. నిర్భయంగా వెళ్ళు. బాబు నిద్రమత్తులో వున్నాడు. జారిపోతాడు జాగ్రత్త' నాకు మాత్రం అతని ప్రతి మాటా శంకనే కలిగిస్తూ యెన్నో భయంకర దృశ్యాలని నా కంటి ముందు నిలుపుతోంది. నోరు పెగలడం లేదు. ఆ వున్న కాస్త మనోనిబ్బరం జారిపోతోంది. కళ్ళల్లో నీరు మళ్ళీ మరోసారి జారింది చెంపలమీదికి. పేల ముఖం వేసి చూశాను అతనివంక అతను మాత్రం ఆ వెనుకటి చిరునవ్వు ముఖంతోనే వున్నాడు.

'బహెన్! నాకో బహెన్ వుండేది. ఆమెకో బిడ్డ. ఈ ప్రపంచంలో ఆమెకు నేను - నాకు ఆమె తప్ప యెవ్వరూ మిగల్లా. తినేందుకు తిండికూడా వుండేదికాదు. ఆఖరికి విసిగి ఓరోజు మిలటరీలో చేరిపోయాను. డబ్బు కూడబెట్టుకొని సెలవు మీద వచ్చాను ఆ చిన్న గుడిసె ఖాళీగా కనిపించింది. నా బహెన్ ఆచూకీ యెక్కడా దొరకలేదు. నేనప్పటి నుండి వెతుకుతున్నాను. చివరికి యీ రోజు భగవంతుడు నా బహెన్‌ని నాకిచ్చాడు. సరే, యేదో చాలా మాట్లాడిస్తున్నాడు. సమయం చాలా అయిపోయింది. పదమ్మా, జీవించి వుంటే తప్పక మళ్ళీ కలుసుకుంటాం.' అన్నాడు గొంతులో విషాదపు జీర కలిసింది.

'దొంగ వెధవలు నయవంచకులు' అని అనుకొన్నాను,

'ఊఁ పద' అన్నాడు రిక్షావాడితో.

రిక్షా కదిలింది. రిక్షా వెనుక ఓ పది గజాలు వచ్చాడతను.

'ఉంటాను బహెన్' అన్నాడు.

ఆగిపోయింది బూట్ల చప్పుడు.

ఇంకో వంద గజాలు దాటితే వస్తుంది మొదటి మలుపు. నేను వెనక్కి తిరిగి చూడడం మొదలుపెట్టేను. అతనూ నిలబడి నిలబడి చూస్తున్నాడు నా రిక్షాను. నా మెడనొప్పి పెడుతున్నా లెక్కచేయక అతడినే చూస్తున్నాను. ఆ తరువాత కూడా నా దృష్టి వెనక్కే తప్ప ముందుకు మళ్ళడం లేదు. అంచేతనే రిక్షావాడు 'ఇక్కడేనా?' అని అడిగే వరకు నేనీ ప్రపంచంలో లేను. అతని ప్రశ్నకి మేల్కొని చూసి 'అవును' అవ'మని దిగిపోయాను,

రిక్షావాడికి డబ్బులిచ్చేను. వెళ్ళిపోయాడు.

ఇల్లు చేరాను. కాని భయం భయంగావుంది. అందరూ తిట్టారు. తలుపు తట్టాను విని అత్తయ్య లేచి వచ్చి తెరచింది. అంతా చిన్నగా మందలించారు. మా వారు మాత్రం ఏమీ మాటాడలేదు. మిగిలిన కుటుంబమంతా సరిపడు తిట్టారని నా పరిస్థితిమీద వారికి జాలికలిగింది 'సరే లెండి' అని మరీ ఆ అధ్యాయానికి ముగింపు వాక్యం చెప్పారు. నేనో మట్టి బొమ్మలా ఆలకించి వూరుకొన్నాను.

× × × ×

సుమారు పదేళ్ళు గడిచాయి. బాబు తొమ్మిదో తరగతి చదువుకొంటున్నాడు. రెండోవాడు ఏడు చదువుతున్నాడు: మూడోవాడు ఐదు. నాలుగోవాడు మూడు. చైనా దురాక్రమణ సందర్భంలో వచ్చిన వార్త అన్ని చదువుతున్నాను. చూచి సాహసగాథలు కట్టింగ్స్ సంపాదించి ఫైల్లో అంటిస్తున్నాడు. రేడియో వార్తలు చెబుతోంటే గుండె హూనమై పోతుండేది. నాకు ఆ వార్తలు విన్న తర్వాత కొంత

నేపు తేరుకోలేకపోయారు. చిన్నమరది ఆఫీసర్ గా సెలక్టయి ట్రయినింగ్ కి వెళుతోంటే అత్తయ్య కన్నీళ్లు పెట్టుకొంది. ఏక పక్ష నిర్ణయంగా యుద్ధ విరమణ అయిపోయిన తర్వాత సెలవులో మా కృష్ణ వచ్చాడు. మా పెద్దక్క కొడుకు కృష్ణ,

వాడికి మా మీద గౌరవం. చిన్నప్పుడు బాగా అల్లరి చేసేవాడు. వాడి చదువు సంధ్యల విషయం అక్కా బావ బెంగపెట్టుకొన్నారు. అప్పుడు మావారు వాడిని తీసికొచ్చి చదివించారు. చదువులమీద వాడికి ఉత్సాహం తక్కువ. ఎస్సెస్సెల్సి అయిపోయిన తర్వాత ఉద్యోగం చేస్తానన్నాడు. ఏం బుద్ధి పుట్టిందో ఒ రోజు సాయంత్రం మూడు దినాల్లో వెళిపోవాలి. వారెంట్ తీసుకొన్నా నన్నాడు. అందరం బాధపడ్డాం. ఎవరూ కాదన్నా లాభం లేకపోయింది. సికింద్రాబాద్ లో ట్రైనింగ్ ఓ సంవత్సరం పూర్తి చేశాడు. తర్వాత పూర్తిగా వెళిపోతూ ఒకసారివచ్చి రెండు దినాలు వుండి వెళిపోయాడు. తర్వాత నేఫాలో వేశారు. మధ్యలో పెళ్ళిచేసుకొన్నాడు. ఇదరు పిల్లలు. మగాళ్ళే.

మిలటరీ కబుర్లన్నీ చెబుతున్నాడు. మన అఫీస్ల లోని వ్యసనములే కారణ మంటున్నాడు. నేఫాలో పరాజితం వాళ్ళ మూలంగా నేనట! సైనికులు చాలా కష్టాలు పడ్డారంట అయినప్పటికి వున్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని విజృంభించి చివరి నెత్తురు చుక్క నేల రాలేవరకూ పోరాడారంట. సాహసంలో భారత జవాన్ ప్రపంచంలో ప్రథమ శ్రేణి. వాడికీ సాటిలేనే లేడు, నిరుపమాన ధైర్య పరాక్రమాల నిధి.

మా కృష్ణ గొంతిలో యుద్ధం దేశం గురించి త్యాగం కాదు. రక్షణ గురించి ప్రాణాలతో ఆటకాదు. రంగస్థలం యుద్ధభూమి. అక్కడ సైనికుడు న్యాయవాది శాంతి రక్షకుడు భవిష్యత్ మానవాళికి దేవతో చర్చస్సు నిచ్చే తపస్వి,

ఆ త్యాగం దేశప్రజలందరికీ అర్థమయితే గాని దేశానికి మోక్షం లేదన్నాడు.

మా కృష్ణ ఎన్ని నేర్చుకొన్నాడు!

'హిందీ భాష మా మీడియమ్ 'అన్నపుడును స్మృతి పదేళ్ళ వెనక్కి పరుగులు తీసింది, ఆ మిలటరీ అన్నయ్య - కనీసం ఆరోజును పేరన్నా కనుక్కో లేదు. ఆ రాత్రి అతడు ఆ రిక్షావాళ్ళను కేక వేయక పోతూంటే, ఆ వచ్చిన రిక్షావాడు భయపడకపోతే - హత్యచేయబడిన ఎంతో మంది—

భయంగా వుంది.

గొంతు నిండు అప్యాయతతో 'బహిన్' అని పిలచిన ఆ మిలటరీ అన్నయ్య.

కృష్ణ ఏమేమో చెపుతున్నాడు. వాడికి నా మీదే ఎక్కువ అనురాగం వాళ్ళ అమ్మ మీద కంటే.

వాడున్న ప్రతి నిమిషమూ యుద్ధ కథలతో నిండిపోయింది. ఇట్టే గడిచిపోయాయి వారం దినాలు.

ఆరోజు వాడి ప్రయాణం ఇంటికి వెళ్ళాకా అత్తవారింటికి వెళ్ళాలి. అక్కడే వున్నారు. కోడలు పిల్లలు తిరుగు ప్రయాణం యేర్పాట్లు చేసుకోవాలి. వాడిని దిగబెట్టడం కోసం స్టేషన్ వరకూ వెళ్ళాం. మా వారిదంతా హడావిడి. కృష్ణ పరవాలేదు. బాబయ్యా అంటూనే వున్నాడు. రైలుకదిలి పోతోంటే మళ్ళీ ఎంతో దిగులనిపించింది. వారు మందలించారు నా కళ్ళల్లోకి చూసి. 'నీ వొక్క దానికే ప్రేమ వుందా? ఈ లోకంలో మరెవరికీ లేదా?' అని!

'పిన్నీ యీసారి వచ్చేటప్పుడు మొదట నీ దగ్గరికే వస్తా' అన్నాడు నా కన్నీళ్ళు చూసి కృష్ణ.

రైలు అదృశ్య మయిపోయింది.

స్టేషన్ లో వారు దినపత్రిక తీసుకొన్నారు.

దాంట్లో మొదటి పేజీలో యుద్ధ ఖైదీలుగా పట్టుబడిపోయిన భారత సైనికులని తిరిగి భారత రెడ్ క్రాస్ వారికి చైనీయులు అప్పచెప్పిన తర్వాత వారు మెక్ మాహన్ రేఖ చేరుకోవడంతోనే భారతమాత పాద ధూళిని ఫాలానికి అద్దుకొంటున్న దృశ్యమది.

'బహిన్' అని మళ్ళీ పిలుపు. అంతరాంతరాలని పట్టుకోన్న పిలుపు.

ఆరోజు తన జీవితానికి ఎంతో మంచి జరిగింది.

మళ్ళీ కళ్ళు నిండాయి అశ్రువులతో.

వారు రిక్షా మాటాడుతున్నారు.

ఆ రోజు......

'అన్నయ్యా' అనుకొంది రిక్షాలో కూచొన్నతరువాత.

ఆ మాట తల్లిపోసిన ఉగ్గుపాలు మింగుతోన్నంత హాయిగా వుంది. ఆ మాటలోని సంగీతం తల్లి ఊయాల్లో వేసి జోల పాడుతున్నంత మధురంగా వుంది

వారు పేపరు పతాక శీర్షికల నించి ముఖం తిప్పి చూసి 'ఇదేమిటి తులసీ' అని ళ్లు తుడిచారు.

చెప్పాను. వెనుక కథనంతా!